www.samasamajam.in

# సమ సమాజం

తెలుగు దిన పత్రిక

తెలంగాణ | మంగళ వారం, 19 జూలై 2022 | ఎడిటర్ : గోసుకొండ పృధ్విరాజు | సంపుటి - 07, సంచిక-105 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## వరంగల్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు రాక

### అసెంబ్లీకి వెళ్లి ఓటేసిన సిఎం కెసిఆర్




**హైదరాబాద్, జూలై 18 (సమ సమాజం):** రాష్ట్ర అసెంబ్లీ కమిటీ హాల్‌లో రాష్ట్రపతి ఎన్నిక పోలింగ్ పక్రియ ప్రశాంతంగా సిగింది. సోమవారం మధ్యాహ్నం సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేసీఆర్‌తో పాటు శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా ఓటు వేశారు. వరంగల్ పర్యటనలో ఉన్న సిఎం కెసిఆర్, మంత్రులు సత్యవతి, హరీష్ రావులతో కలసి నేరుగా అసెంబ్లీకి వచ్చారు. విపక్షాల అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు టీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు 116 మంది ఎమ్మెల్యేలు ఓటేశారు. ఇంకా మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. ఈ నెల 21న ఎన్నిక ఫలితాలను ప్రకటిస్తారు.

## పార్లమెంట్ భవనంలో రాష్ట్రపతి ఎన్నిక తొలుత ఓటేసిన ప్రధాని మోడీ

### తరవాత ఓటేసిన మంత్రులు, ఎంపిలు

**న్యూఢిల్లీ, జూలై 18 (సమ సమాజం):** రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి పోలింగ్ సోమవారం ఉదయం ప్రారంభమైంది. తొలుత ప్రధాని మోడీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పార్లమెంట్‌లోని రూమ్ 63లో ఈ పోలింగ్ ప్రారంభమైంది. ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. క్యూలైన్లలో నిలబడి ఎంపీలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పార్లమెంట్ సహా ఆయా రాష్ట్రాల అసెంబ్లీల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఓటు హక్కును వినియగించుకున్నారు. సీక్రెట్ బ్యాలెట్ ఓటింగ్ విధానంలో పోలింగ్ జరుగుతోంది. ఎంపీలకు ఆకుపచ్చ, ఎమ్మెల్యేలకు గులాబీ రంగు బ్యాలెట్ పత్రాలు రూపొందించారు. 4809 మంది ఎలక్టోరల్ కాలేజి సభ్యులు ఓటు హక్కును

2వ




## ఎమ్మెల్యే సీతక్క పొరపాటు

### యశ్వంత్‌కు బదులుగా ముర్ముకు ఓటు




2వ

**హైదరాబాద్, జూలై 18 (సమ సమాజం):** కాంగ్రెస్ ఎమ్మెల్యే సీత అనుకోకుండా తన ఓటును రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు బదులుగా ముర్మకు వేశారు. విపక్షాల అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు ఓటు వేయబోయి పొరపాటున మొదటి ప్రాధాన్యతా ఓటును బీజేపీ అభ్యర్థి ద్రౌపది ముర్ముకు వేశారు. విపక్షాల అభ్యర్థి యశ్వంత్ సిన్హా కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. మొదటి ప్రాధాన్యత ఓటును సీతక్క ముర్మ్మాకు ఓటు వేసుకుంది. ఇంకా బ్యాలెట్ లో సీతక్క ఓటు వేయలేదు. ఆర్వోతో ఆమె డిస్కస్ చేస్తున్నారు. కొత్త బ్యాలెట్ పత్రం కోసం అభ్యర్థిస్తున్నారు. ఫైనల్ నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. అయితే సీతక్క పొరపాటున మొదటి ప్రాధాన్యతా ఓటును ముర్మ్మాకి వేశారా?

## హైదరాబాద్ విద్యార్థికి భారీ స్కాలర్‌షిప్



**హైదరాబాద్, జూలై 18 (సమ సమాజం):** అమెరికాలోని ప్రముఖ వెల్లస్లీ కాలేజీలో హైదరాబాదీ బాలిక భారీ స్కాలర్‌షిప్‌తో సీటు సంపాదించారు. మల్కాజిగిరికి చెందిన శ్రీయా లక్కాప్రగడ పదోతరగతి వరకు సైనిక్‌పురిలోని భారతీయ విద్యాభవన్‌లో, డెల్టా కాలేజ్‌లో ఇంటర్ చదివారు. అనంతరం డెక్స్‌టెరిటీ గ్లోబల్ మార్గదర్శకత్వంలో అమెరికాలో ప్రముఖ కాలేజీల్లో సీటు కోసం దరఖాస్తు చేశారు. పలు అంశాల్లో ప్రతిభ చూపిన శ్రీయ.. వెల్లస్లీ కాలేజీలో రూ.2.70 కోట్ల స్కాలర్‌షి?పనకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీయ మాట్లాడుతూ వెల్లస్లీ కాలేజీలో కంప్యూటర్‌సైన్స్


2వ

# ప్రజలకు భారంగా పాలకుల నిర్ణయాలు

### గుదిబండగా మారిన మోడీ ఆర్థిక విధానాలు ◆సామాన్యులకు దూరంగా బ్యాంక్ సేవలు

**న్యూఢిల్లీ, జూలై 18 (సమ సమాజం):** మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. ప్రభుత్వ విధానాలు పారదర్శకంగా లేవు. ప్రజలు ఓ పూటతిని ఓ పూట పస్తులుండి కూడబెట్టుకోవడం అలవాటు. చిన్నమొత్తాల పొదుపుతో సంసారాలు లాగిస్తుంటారు. పిల్లల చదువులు, పెళ్లిళ్లు కూడా భారంగా మారిన దశలో ప్రతిదానికీ పన్ను కట్టాలన్న దురాలోచన ప్రభుత్వాలకు అవసరమా అన్నది ఆలోచించాలి. సమాంతర ఆర్థిక వ్యవస్థను సవాలు చేసే ప్రయత్నాలు సరికాదు. విపరీతంగా పన్నలు బాదుడు కారణంగా ప్రజలు పన్నులు ఎగ్గొట్టే అవకాశాలు వెతుకుతారు. ఇలాంటి పరిస్థితి ఎందుకన్నది చర్చించాలి. ప్రజలు తాము సంపాదించిన డబ్బును ధైర్యంగా బ్యాంకుల్లో వేసుకుని నింపాదిగా ఉండే వ్యవస్థ కావాలి. బ్యాంకులు ప్రజలకు దూరంగా..ఎగవేత దారులకు దగ్గరగా అవుతున్న వైనం పోవాలి. బ్యాంకుల సంస్కరణలు రావాలి. ఎగవేతదారులకు వణుకు పుట్టాలి. పారదర్శక విధానాలు ఉంటే..బ్యాంకులు ప్రజల కోసమే ఉంటే..ప్రజలకు చిట్టీలు వేయడం,కూడబెట్టుకోవడం అన్నది ఉండదు. నేరుగా బ్యాంకుల్లోనే డబ్బును దాచుకుంటారు. తామే ప్రజలను పట్టించుకోవడం లేదని పాలకులు గుర్తించడం లేదు. డబ్బు బ్యాంకులో పడిన ప్రతిపైసా నల్లధనంగా పరిగణించే విధానం పోవాలి. నోట్లరద్దు వంటి నిర్ణయాలు తీసుకున్నప్పుడు మొదలైన ఆర్థికరంగం తరవాత అదేపనిగా తీవ్రంగా దెబ్బ తింటూ వచ్చింది. మోదీ ప్రభుత్వం ఇలా చేజేతులా చేసిన పాపాల జాబితాలో ఇంకా అనేకం ఉన్నాయి. జీఎస్టీ, ఎన్నికల బాండ్లు మరింత దుర్మార్గమైనవి. పార్టీలకూ కార్పొరేట్ సంస్థలకు మధ్య ఒక బలమైన బంధాన్ని ఏర్పరిచాయి. కార్పొరేట్ సంస్థలు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా పార్టీలను ప్రభావితం చేస్తాయి. ప్రభుత్వ ఏర్పాటును నిర్ణయిస్తాయి. ఎన్నికలకు ముందు, తరువాత కూడా ఈ బాండ్ల బంధం దృఢంగా కొనసాగుతూనే ఉంటుంది. జిఎస్టీ స్లాబులు చూస్తుంటే కేవలం అహంకార ధోరణిని మోడీ సర్కార్ కొనసాగిస్తోందని రుజువు అవుతోంది. ఏకీకృత పన్ను విధానం పేరుతో మోడీ ప్రభుత్వంతీసుకుని వచ్చిన జిఎస్టీతో ఎన్ని అగచాట్లు పడుతున్నారో ఎన్నడైనా చర్చించారా...? మోడీ చేపట్టిన పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి అమలు వంటి చర్యల నేపథ్యంలో దేశ ఆర్థిక వ్యవస్థ మాంద్య పరిస్థితులను ఎదుర్కొంటున్నది. పెద్దనోట్ల రద్దు మౌలిక సంస్కరణ అన్న మోడీ ఇప్పటి వరకు జరిగిన నష్టాలను పరిగణించడం లేదు. కనీసంగా పునరాలో చన చేయడం లేదు. ఆయా రాష్ట్రాలు కోరుతున్నా పరిశీలన చేయడం లేదు. నోట్ల రద్దుతో డిజిటల్ లావాదేవీలు పెరిగాయని చెప్పు కోవడమే తప్ప అందుకు సామాన్యులు పడుతున్న కష్టాలను గుర్తించడం లేదు. నగదు లభ్యత శాతం తగ్గిందని, తాత్కాలిక సవాళ్లు ఉండొచ్చని అంటున్న మోడీ


2వ




# రూపాలు మార్చారు... శాస్త్రోక్తంగా పూజల్లేవు

- గర్భాలయంలో పూజలు సక్రమంగా లేవు
- మీ కళ్లు తెరిపించడానికే భారీ వర్షాలు కరిపిస్తున్నా
- లష్కర్ బోనాల రంగంలో స్వర్ణలత ఆగ్రహం

**హైదరాబాద్, జూలై 18 (సమ సమాజం):** ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో రంగం కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. ఆలయంలో సరిగ్గా పూజలు చేయడం లేదని, ప్రతీ ఏడాది మొక్కుబడిగా పూజలు నిర్వహిస్తున్నారని ఆక్షేపించారు. భక్తుల సంతోషం కోసం పూజలు అందుకుంటున్నా. కానీ ఇష్టపూర్వకంగా పూజలు అందుకోలేకపోతున్నా. ఈ విషయం ప్రతీ ఏడాది నా నోటితో చెప్పించాలనుకుంటున్నారు. పూజల విషయంలో సంతోషంగా లేనని చెప్పినా... మారడం లేదు. నా బిడ్డలే కదా అని కడుపులో పెట్టుకుంటున్నా. గర్భాలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించాలి. మొక్కుబడిగా కాకుండా పూజలు సక్రమంగా చేయాలని అన్నారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర వైభవంగా జరుగుతున్నది. అమ్మవారి బోనాల కార్యక్రమంలో భాగంగా ఆలయంలో రంగం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. తన భక్తులను ఎలాంటి ఆపద లేకుండా చూసుకుంటానని, కంటతడి పెట్టకుండా పూజలు చేయాలని, కోరుకున్నది తప్పక నెరవేరుతుందని భవిష్యవాణి చెప్పారు. గర్భిణులకు, బాలింతలకు ఎటువంటి బాధలు రానివ్వనని అమ్మవారి వాక్కుగా చెప్పారు. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారి ఆషాఢ



2వ

## శ్రీశైలం ప్రాజెక్టుకు పెరుగుతున్న వరద

### ఎగువనుంచి కొనసాగుతున్న ప్రవాహం

**కర్నూలు, జూలై 18 (సమ సమాజం):** శ్రీశైలం ప్రాజెక్టుకు అంతకంతకూ వరద తాకిడి పెరుగుతోంది. ఎగువన ఉన్న జూరాల, తుంగభద్ర డ్యాంల నుంచి భారీగా ప్రవాహం వచ్చి చేరుతోంది. కర్ణాటకలో వర్షాలు కురుస్తుండడంతో ఆల మట్టి, తుంగభద్ర జలా శయాలకు ఇన్‌ఎలో కొన సాగుతోంది. ఈ ప్రాజెక్టులు పూర్తి స్థాయి నిల్వ



2వ

## అసెంబ్లీ కమిటీ హాలులో రాష్ట్రపతి ఎన్నిక

- తొలి ఓటు వేసిన మంత్రి కెటిఆర్
- తెలంగాణ భవన్‌లో మాక్ పోలింగ్ నిర్వహణ



**హైదరాబాద్, జూలై 18 (సమ సమాజం):** అసెంబ్లీ కమిటీ హాలులో రాష్ట్రపతి ఎన్నిక పోలింగ్ ప్రారంభమైంది. శాసనసభ కమిటీ హాలులో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మంత్రి కేటీఆర్ మొదటి ఓటుహక్కు వినియోగించుకున్నారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా ఓటు వేసారు.

2వ

# సంపాదకీయం

## ప్రజా సమస్యలే ఎజెండాగా పార్లమెంట్ సాగాలి !

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అవుతున్న వేళ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, దేశం ఎదుర్కొం టున్న సవాళ్లపై సమగ్రమైన చర్చలు జరగాలి. వ్యక్తిగత దూషణలు, పార్టీల ఎజెండాలు పక్కన పెట్టి ప్రజల పక్షాలన విపక్షాలతో పాటు అధికార పక్షం కూడా చర్చ చేయాలి. ప్రధానంగా జీఎస్టీ వడ్డింపుల భారంతో ప్రజలు పడుతున్న నరకయాతనలను విపక్షాలు చర్చించాలి. ఆదాయం వస్తుందన్న ఆనందంలో ప్రభుత్వం ఉంది. ఇది సరికాదు. పన్నులు ఏ రూపంలో ఉన్నా ప్రత్యక్షంగా దాని ప్రభావం సామాన్యులపైనే అన్నది గుర్తించాలి. ఎన్నికల్లో గెలవడం ప్రజామోదం కాదని గుర్తించాలి. ఎన్నికల్లో గెలవడానికి నానాగడ్డి కరిచిన సంగతి ప్రజలకు తెలుసు. అలాగే తమకు ప్రజామోదం ఉందని అనుకుంటున్నట్లే మోడీ కూడా తమకు ప్రజామోదం ఉందని..అందుకే తాము చేస్తున్న పనులన్నీ ప్రజల కోసమే అని భావిస్తున్నారు. ఈ రకమైన వాదన ప్రాంతీయ పార్టీలకు గానీ, మోడీకి గాని మంచిది కాదు. ఈ ఎనిమిదేళ్ల కాలాన్ని తీసుకుంటే దేశంలో ప్రజల ఆర్థికస్థితిగతులు దారుణంగా దెబ్బతిన్నాయి. రూపాయి విలువ దారుణంగా పడిపోయింది. పన్నుల భారం మోయలేనిదిగా మారింది. నోట్ల రద్దు మొదలు,జీఎస్టీ వరకు వేస్తున్న పన్నులన్నీ ప్రజలు పీల్చిపిప్పి చేసేలా ఉన్నాయి. ఓ వైపు కేంద్రం వేస్తున్న పన్నులు..మరోవైపు రాష్ట్రాలు వేస్తున్న పన్నులు తడిసి మోపెడవుతున్నాయి. మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల నడ్డి విరిచేలా తయారయ్యాయి. ఈ పరిస్థితులు మారాలి. పన్నులు ఏవైనా ప్రత్యక్షంగా,పరోక్షంగా జలపైనే పడుతాయని గుర్తించాలి. భారత్ లో మొదటి నుంచీ పన్ను వ్యవస్థ సమర్థంగా లేదనే చెప్పాలి. పన్నులు వసూలు చేయడం ..ఓట్ల కోసం పథకాలు పెట్టడం అన్న పద్దతి పోవాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్న వివిధ రకాల పథకాలు.. డబ్బుల పందేరం చూస్తుంటే చేతికి ఎముకలు లేనంతగా సాగుతున్నాయి. ఇవన్నీ కూడా పాలకుల అబ్బ సొత్తు కాదు. ప్రజలకు జవాబు దారీగా ఉండాల్సిన పాలకులు ఇబ్బడిముబ్బడిగా చేస్తున్న ఖర్చులకు ఎవరు బాధ్యులన్నది ముందుగా చర్చ చేయాలి. భారతదేశం పేదల సమాహారం అని గుర్తించాలి. పేదల పేరు చెప్పి వారిని మరింత పేదలుగా మారుస్తున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా పన్నుల చెల్లింపులను పెంచడమే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. సోమవారం నుంచి సామాన్యుడి హోమ్ బడ్జెట్ మరింత భారం అయ్యింది. అనేక గృహోపయోగ వస్తువులు, హోటళ్లలో రూమ్ బుకింగ్, బ్యాంకింగ్ సేవలపై జీఎస్టీ భారం మరింత పెరిగింది. గత నెల చండీగఢ్‌లో జరిగిన జీ ఎస్టీ కమిటీ సమావేశం ఇందుకు ఆమోదముద్ర వేసింది. ఇప్పటి వరకు పన్ను మినహాయింపు ఉన్న అనేక వస్తువులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావటంతో పాటు కొన్ని వస్తువులపై జీఎస్టీ మరింత పెంచేందుకూ ఈ సమావేశం ఆమోదం తెలిపింది. సవరించిన కొత్త జీఎస్టీ రేట్లు సోమవారం నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. దీంతో కొన్ని వస్తు, సేవలు మరింత భారం కానున్నాయి. దీంతో ఓ రకంగా సగటు జీవిపై ధరల పిడుగు పడిందనే చెప్పాలి. ఏడాదిలో 32శాతం భారం పడింది. ధరాభారంతో సామాన్యుడు చితికి పోతున్నాడు. గత ఏడాది కాలంలో మసాల దినుసులు, సబ్బులు, బియ్యం మొదలుకుని అనేక వినియోగ వస్తువుల ధరలు సగటున 32 శాతం పెరిగాయి. ఏడాది క్రితం మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉపయోగించే సన్న బియ్యం కిలో రూ.40-41 మధ్య లభించేది. ఇప్పుడదే బియ్యం కిలో రూ.48 నుంచి రూ.50 పలుకుతోంది. బిజోమ్ అనే రిటైల్ ఇంటలిజెన్స్ సంస్థ ఒక నివేదికలో ఈ విషయం వెల్లడించింది. గత ఏడాది జూన్‌తో పోలిస్తే ఈ ఏడాది జూన్‌లో కొత్తిమీర కట్ట 16.9 శాతం, గరం మసాలా ప్యాకెట్ల ధర 15.6 శాతం పెరిగాయి. బ్రాండెడ్ పాలు, బ్రెడ్‌ల ధరలూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది జూన్‌లో 5.4 నుంచి 12.3 శాతం పెరిగాయి. ఇదే సమయంలో బ్రాండెడ్ సబ్బులు, ఫ్లోర్ క్లీనర్లు, డిటరెజ్ఎంట్ల ధరలూ 9.7 శాతం నుంచి 15 శాతం వరకు కొండెక్కాయి. బ్రాండెడ్ బాస్మతి బియ్యం ధర 32 శాతం పెరిగింది. ఇదే సమయంలో వెన్న, నెయ్యి ధరలూ 5.3 శాతం నుంచి 7.7 శాతం పెరిగాయి.సోమవారం నుంచి పలు ఉత్పత్తులపై జీఎస్టీ పన్ను పోటు పడుతోంది. ప్రభుత్వం వెతికివెతికి ఏయే రకాల పై పన్నులు వేయవచ్చో ఆలోచిస్తోంది. ఇంతకన్నా దారుణం ఉండదు. జిజియా పన్నులాగా అసలు పన్ను లేని వస్తువు కానరావడం లేదు. ఈ జాబితాలో తాజాగా చెంచాలు, షార్ప్‌నర్స్, చెక్‌బుక్స్ సహా మరికొన్ని వస్తువులు చేరాయి. ఇదేనా మనం సాధించిన అభివృద్ధి, పురోగతి అన్నది అధికార విపక్షాలు చర్చించాలి. 12 శాతం పన్ను పరిధిలోఉండే వస్తువుల్లో తాజాగా సోలార్ వాటర్ హీటర్లు, యంత్రాలుఅన్ని రకాల తోలు వస్తువులుఅన్ని రకాల ప్రింటెడ్ మ్యాపులు, చార్టులు రోజువారీ అద్దె రూ.1,000 వరకు ఉండే హోటల్ రూమ్ లు, ప్రభుత్వ స్థలాల్లో మట్టిపని, సబ్ కాంట్రాక్టులకు సంబంధించిన వర్క్ కాంట్రాక్టులు చేరాయి. 8శాతం పన్ను పరిధిలోని వస్తువులు ఎల్ఈడీ బల్బులు, సిరా, చాకులు, బ్లేడ్లు, పెన్సిల్ షార్ప్‌నర్లు, బ్లేడ్లు, స్పూన్లు, ఫోర్కులు, గరిటెలు, స్కిమ్మర్లు, కేక్ సర్వర్లుప్రింటింగ్, రైటింగ్, డ్రాయింగ్ కోసం ఉపయోగించే ఇంక్, ఫిక్సర్, మెటల్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డులువిద్యుత్, సైకిళ్లతో నడిచే పంపులు, పాడి పరిశ్రమ కోసం ఉపయోగించే యంత్ర పరికరాలువిత్తనాలు, ఆహార ధాన్యాలు, పప్పుల క్లీనింగ్, సార్టింగ్, విత్తనాల గ్రేడింగ్ యంత్రాలుచిరు ధాన్యాల మిల్లింగ్ కోసం ఉపయోగించే యంత్ర పరికరాలువెట్ గ్రైండర్లు, ఎయిర్ బేస్డ్ ఆటా చక్కి, చెక్ బుక్‌లురోడ్లు, వంతెనలు, రైల్వే, మెట్రో, మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు, శ్మశానాల నిర్మాణ పనుల వర్క్ కాంట్రాక్టులుకేంద్ర-రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల నిర్వహణలోని చారిత్రక ప్రాధాన్యత ఉన్న కట్టడాలు, కాలువలు, ఆనకట్టలు, పైప్‌లైన్లు, నీటి సరఫరా ప్లాంట్లు, విద్యా సంస్థలు, ఆస్పత్రులకు సంబంధిం చిన వర్క్ కాంట్రాక్టులు చేరాయి. జీఎస్టీ పరిధిలోఐసీయూ మినహా రోజువారీ అద్దె రూ.5,000 పైన ఉండే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) వర్తించని హాస్పిటల్ రూమ్‌లుప్రీ ప్యాకేజ్డ్ లేదా లేబుల్డ్ బియ్యం, గోధుమ పిండి, బటర్ మిల్క్, పెరుగు, లస్సీ, పన్నీర్ కూడా చేరాయి. వీటికి పార్లమెంట్ జవాబుదారీగా ఉండాలి. ప్రజలకు సమాధానం చెప్పుకోవాలి. ప్రజలపై పడుతున్న భారాన్ని వెంటను సమావేశాల్లో చర్చించాలి. విపక్షాలు ఐక్య కార్యాచరణతో ప్రభుత్వాన్ని నిలదీయాలి. గోలచేసి వాకౌట్లు చేస్తే సరిపోదని గుర్తించాలి. ఇలాగే చేస్తూ పోతే రాజకీయ పార్టీలను ప్రజలు నమ్మే స్థితి పోతుందని గుర్తించాలి. ఈ సమావేశాల్లో ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చేలా రాజకీయాలను పక్కన పెట్టడం ద్వారా ప్రజలపక్షం వహించాలి.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# హైదరాబాద్ విద్యార్థికి భారీ స్కాలర్‌షిప్

(మొదటి పేజీ తరువాయి) లేదా సైకాలజీలో డిగ్రీ చదివే అవకాశాలున్నాయని, ఆ తర్వాత మాస్టర్స్ కూడా అమెరికాలో పూర్తి చేస్తానని వివరించారు. ఎంఎస్ పూర్తయ్యాక.. స్టార్టప్‌ను ప్రారంభిస్తానన్నారు.

# అసెంబ్లీ కమిటీ హాలులో రాష్ట్రపతి ఎన్నిక


(మొదటి పేజీ తరువాయి) అంతకుముందు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మాక్ పోలింగ్‌కు మంత్రులు, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అనంతరం అక్కడి నుంచి బస్సుల్లో నేరుగా అసెంబ్లీకి చేరుకున్నారు. విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థిగా యశ్వంత్ సిన్హా, బీజేపీ అభ్యర్థిగా ద్రౌపది ముర్ము ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ నెల 21న ఫలితాలను వెల్లడిస్తారు. కాగా, ఈఎన్నికల్లో రాష్ట్ర శాసనసభ్యుల ఓటు విలువ 132. మొత్తం 119 మందికి సంబంధించిన ఓట్ల విలువ 15,708. పోలింగ్‌కు 15నిమిషాల ముందే అసెంబ్లీకి బీజేపీ ఎమ్మెల్యేలు వచ్చి చేరుకున్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేయడానికి దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ముందే అసెంబ్లీకి చేరుకున్నారు. మొదటి ఓటు బీజేపీ ఎమ్మెల్యేలదే ఉండేలా ఎమ్మెల్యేలు రాజసింగ్, ఈటల రాజేందర్ , రఘునందనరావు ప్లాన్ చేశారు. ఈ క్రమంలోనే ఆత్మప్రబోధానుసారం ఓటు వేయాలని ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కలిసి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. అయితే మంత్రి కేటీఆర్ మొదట ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆ తర్వాత పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఓటు వేశారు. ఎన్నికల సంఘం ప్రత్యేక అనుమతితో.. ఆంధ్రప్రదేశ్‌లోని కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి.. రాష్ట్ర శాసనసభలో ఓటు వేశారు.

# ఎమ్మెల్యే సీతక్క పొరపాటు



(మొదటి పేజీ తరువాయి) లేదంటే కావాలనే అణగారిన వర్గాలకు చెందిన మహిళ అనే సానుభూతితో ఓటేశారా? అని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఓటు వేసి బయటకు వచ్చిన అనంతరం ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ.. తను పెన్సిల్ అనుకొని బ్యాలెట్ పైన గీయడంతో మార్కు పడిపోయిందన్నారు. అందుకోసం ప్రత్యేకంగా బ్యాలెట్ పేపర్ ఇవ్వాలని అడిగానన్నారు. కొత్త బ్యాలెట్ పేపర్ ఇవ్వలేదని.. దీంతో మళ్లీ అదే బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేసి వచ్చానని.. ఎన్నికల కమిషన్ ఎలా పరిగణిస్తుందో చూడాలని పేర్కొన్నారు. శాసనసభలోని కమిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో అధికార, విపక్ష పార్టీల ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా ఓటువేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీతక్క వంతు వచ్చింది. ఎన్నికల అధికారులు ఇచ్చిన బ్యాలెట్‌పేపర్‌పై ఎన్డీఏ అభ్యర్థికి టిక్ చేశారు. గ్రహించిన ఆమె తాను పొరపాటున ఓటు వేశానని, మరో బ్యాలెట్ పేపర్ ఇవ్వాలని ప్రిసైడింగ్ అధికారులను కోరారు. అయితే నిబంధనల ప్రకారం మరో బ్యాలెట్ పేపర్ ఇవ్వలేమని అధికారులు చెప్పారు. అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బ్యాలెట్ పేపర్‌ను డ్రాప్ బాక్స్‌లో వేయకుండా అక్కడినుంచి వెళ్లిపోయారు. అధికారుల తుది నిర్ణయం కోసం వేచిచూస్తున్నారు.

# రూపాలు మార్చారు... శాస్త్రోక్తంగా పూజల్లేవు



(మొదటి పేజీ తరువాయి) బోనాల జాతర సందర్భంగా రెండోరోజు సోమవారం రంగం కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి విగ్రహానికి భక్తులు అడ్డుగా నిలబడవద్దని సూచించారు. అమ్మవారికి పూజలు మొక్కుబడిగా చేస్తున్నారని అన్నారు. సంతోషంగా పూజ చేస్తున్నానంటున్నారు... మీ హృదయం మీద చేయి పెట్టి ఎంత సంతోషంగా చేస్తున్నారో చెప్పండి... నాకు పూజలు అందుతున్నాయో లేదో మీరే చెప్పండి.. ప్రతి ఏటా నా నోటితో చెప్పిస్తున్నారు. నా గుడిలో పూజలు సరిగా జరపడం లేదు.. మీరు గర్భాలయంలో శాస్త్రబద్ధంగా పూజాలు చేయండి.మొక్కుబడిగా చేయకండి., ప్రతి ఏడూ నాకు ఆటంకమే చేస్తున్నారు. ఎన్ని రూపాల్లో నన్ను మారుస్తారు.. మీకు నచ్చినట్టు నన్ను మారుస్తారా? నేను మీ హృదయాల్లో చేరి పలుకు వినిపిస్తున్నా.. మీరు పెడదోవ పడుతున్నారు. స్థిరమైన రూపంలో నేను కొలువుదీరాలి అనుకుంటున్నా.., నా రూపాన్ని స్థిరంగా నిలపండి. మీ కళ్లు తెరిపించడానికే నేను కుంభ వర్షాలు కురిపిస్తున్నాను.. నా ఆగ్రహం తట్టుకోలేరనే గోరంత చూపుతున్నాను.. కొండంత తెచ్చుకుంటున్నా.. నాకు గోరంత పెడుతున్నారు.' అంటూ మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. స్థిరమైన రూపంలో నేను కొలువుదీరాలని అనుకుంటున్నా. నా రూపాన్ని స్థిరంగా నిలపండి. మీరేంటి నాకు చేసేది.. నేను తెచ్చుకున్నదే కదా. దొంగలు దోచినట్లుగా నా నుంచే మీరు కాజేస్తున్నారు. నా విగ్రహ ప్రతిష్ఠను ఏడాదిలోపు నాకు స్థిరంగా చేయండి. ఎటువంటి ఆపద లేకుండా మిమ్మల్ని బాగా చూసుకుంటా. మీరు కోరుకున్నది తప్పక నెరవేరుతుంది. కంటతడి పెట్టకుండా నాకు పూజలు చేయండి. మీరు ఎన్ని తప్పులు చేసినా నా కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నా. గర్భిణులు, బాలింతలకు ఎటువంటి రానివ్వను' అని స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. కాగా, రంగం కార్యక్రమం నేపథ్యంలో మహంకాళి ఆలయంలో భక్తులకు అమ్మవారి దర్శనం నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు భారంగా పాలకుల నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి) శాశ్వత సవాళ్లపై చర్చించడం లేదు. నోట్లరద్దుతో పెరిగిన ఆర్థిక గందర గోళం, జిఎస్‌టి విధింపుతో వస్తు, సేవల రంగాలలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ మహా మాంద్యం వైపు అడుగులు వేస్తోందని ఆందోళన వ్యక్తం అవుతున్నా పట్టించుకోకుండా గుడ్డిగా పాలన చేస్తున్నారు. ఇంకా ఎక్కడెక్కడ వాతలు పెట్టవచ్చో అని శోధిస్తున్నారు. వ్యవసాయ ఖర్చులు పెరిగి, ఆదాయం తగ్గుతుండటం తో నిరాశ, నిస్పృహ లకు గురవుతున్న రైతన్నలు వీధుల్లోకెక్కుతున్నారు.. ఇప్పటికే ప్రజల్లో వెల్లువెత్తు తున్న వ్యతిరేకతకు తోడు ప్రతిపక్షాలు కూడా మోడీ ప్రభుత్వ నిరంకుశ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరుబాట పట్టారు. ఈ క్రమంలో దేశీయంగా పన్నులు విధానాం సమీక్షించాలి. ప్రజలను దొంగలుగా చూపి పన్నులు ముక్కు పిండి వసూలు చేసే విధానాలు పోవాలి. దీనిపై ప్రాంతీయ పార్టీలు తొలుత చర్చించాలి. ప్రజల్లోకి తీసుకుని పోవాలి. అప్పుడే ప్రజలు తమ పడుతున్న బాధలేంటో చెబుతారు. ఈ పరిస్థితుల్లో ప్రధాని నరేంద్రమోడీపై కూడా అటు సొంతపార్టీలోనూ, బయటా తీవ్ర వ్యతిరేకత పెరుగుతోంది. మొన్నటికి మొన్న చేనేతపై జివిఎస్టీ పెంచాలని చూశారు. ముఖ్యంగా ఆర్థిక మందగమనం, ఉద్యోగాలు కోల్పోయి నిరుద్యోగులుగా మారుతున్న యువత, పంటలకు గిట్టుబాటు ధర లభించని రైతన్నల ఆగ్రహం వంటి వాటితో ప్రధాని మోడీ తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. సొంత పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు ప్రధానిపై గతంలో విమర్శనాస్త్రాలు సంధించారు. అయినా ఇవేవీ పట్టించుకునే స్థితిలో మోడీ లేడు. ఆయనప్రయోజనాలు వేరుగా ఉన్నాయి కనుకనే ప్రజలకోణంలో కరెక్ట్ అని చెప్పడం అలవాటు చేసుకున్నాడు. చాయ్ అమ్ముకునే స్టేజి నుంచి వచ్చిన వాడికి ప్రజల ఆకలిబాధలు తెలియాలి. కానీ మోడీకి అవేవీ తెలవనడానికి ప్రస్తుత పాలనే నిదర్శనం. అందుకే జిఎస్టీని మరింతగా విస్తరించి సామాన్యుల నడ్డి విరిచేందుకు కొరడా ఝుళిపిస్తున్నారు. దీని ప్రభావంతో ప్రజలకు చుక్కలు చూపించిన మోడీ సర్కార్ రియల్ రంగంపైనా తన దృష్టిని సారించి వడ్డింపులను పెంచేసింది. నోట్ల రద్దుతో బ్యాంకుల్లో వడ్డీలు తగ్గుతాయని, గృహరుణాలు చౌకగా మారుతాయని చేసిన ప్రచారం ఉత్తిదే అని తేలిపోయింది. రియల్ రంగంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు చూస్తుంటే సామాన్యులు, పేదమధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే స్థితి లేదు. నిజానికి ఈ రంగంలో అధ్యయనం చేసి ప్రజలు తమంత తాముగా ఇల్లు కొనుక్కు నేలా చేస్తే ప్రజలు హర్షించేవారు. కానీ అలా జరగడం లేదు. ఉద్యోగం చేస్తున్న వారు బ్యాంక్‌కు వెళ్లి రుణం తీసుకుని ఇల్లు కొంటే 30 ఏళ్లయినా రుణం తీరని రోజులివి. అలాగే సవాలక్ష సమస్యలు. రిజిస్ట్రేషన్ ఛార్జీలు తడిసి మోపెడు అవుతున్నాయి. పేద మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను మోడీ ప్రభుత్వంతో పాటు, రాజ్యాంగ సవరణలు అంటున్న కెసిఆర్ కూడా కూల్చేశారు. పన్నుల ఎగవేత అత్యధికంగా ఉండే రంగం రియల్ ఎస్టేటేనని ,అక్కడే నగదు లావాదేవీలు ఎక్కువగా ఉంటాయని పాలకుల భావన. కానీ పారదర్శక విధానాలు ఉంటే ఏ ఒక్కరూ పన్నులు ఎగవేయరని గుర్తించడం లేదు. పన్నులు ఎక్కడ వేసినా వాటి మంట ప్రజలకే తగులుతుందని పాలకులు గుర్తించాలి. నిజంగా గృహ నిర్మాణం పారదర్శకంగా సాగక పోవడానికి కేంద్ర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలే కారణం. దీనిపై అధ్యయనం చేయకుండా ఎక్కడ నుంచి ఎలా పన్నులు రాబట్టాలన్నదే ప్రభుత్వాల లక్ష్యంగా కనిపిస్తోంది. భూమి, ఇతర స్థిరాస్తులపై ఎలాంటి జీఎస్టీ ఉండదని మొదట్లో తెలిపి తరవాత ఇల్లు కొనేవారికి దానిని ఓ భారంగా మార్చారు. ప్రభుత్వాలు ఉన్నదానికి కాస్తంత ఎక్కువచేసి చెప్పుకోవడం సహజమే. కానీ, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం లేనిదానిని ఉన్నట్టుగా, జరగనిదానిని జరిగినట్టుగా చూపుతూ అందరినీ మించిపోయింది. నిజాన్ని ఒప్పుకోవడం, లోపాలను అంగీకరించకపోవడం వంటి లక్షణాలు అస్సలు కనిపించవు. ఇక, సరిదిద్దుకోవడమన్నది లేనేలేదు.

# రాష్ట్రపతి ఎన్నికను బహిష్కరించిన అకాలీదళ్ ఎమ్మెల్యే

**చండీఘడ్, జూలై 18 (సమ సమాజం):** జరిగిన రాష్ట్రపతి ఎన్నికల ఓటింగ్‌లో అకాలీదళ్ ఎమ్మెల్యే మన్‌ప్రీత్ సింగ్ అయ్యాలీ పాల్గొనలేదు. ఆ ఎన్నికను బహిష్కరిస్తున్నట్లు ఆయన తన ఫేస్‌బుక్‌లో ఓ వీడియో ద్వారా తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థి ముర్ము లేదా విపక్ష అభ్యర్థి యశ్వంత్‌కు ఓటు వేయడం లేదని ఆయన ఆ వీడియోలో వెల్లడించారు. 1984లో జరిగిన సిక్కుల ఊచకోతకు కాంగ్రెస్ కారణమని, అందుకే ఆ పార్టీకి ఓటు వేయడం లేదని అన్నారు. పంజాబ్ సమస్యల్ని కాంగ్రెస్ పరిష్కరించలేదన్నారు. అధికారంలో ఉన్న బీజేపీ కూడా పంజాబ్ సమస్యల్ని పట్టించుకోలేదని, ఎందుకు అలా జరిగిందో తెలియదన్నారు. ద్రౌపది ముర్ము నామినేషన్‌కు ముందు సిక్కు వర్గీయులను ఎవరూ కలవలేదని ఆయన అన్నారు. అయితే ఈ ఎన్నికల్లో అకాలీదళ్ పార్టీ ముర్ముకు మద్దతు పలికిన విషయం తెలిసిందే. అకాలీదళ్ పార్టీ తరపున పంజాబ్ అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారు. ఆ పార్టీకి లోక్‌సభలో ఇద్దరు ఎంపీలు ఉన్నారు.

# అబద్ధాలతో అభివృద్ధి ప్రచారం

- క్షేత్రస్థాయిలో వెక్కిరిస్తున్న నిజాలు
- బహిరంగ మలవిసర్జన, విద్యుత్ రంగాల్లో అసత్యాలు
- లెక్కలు మార్చినంత మాత్రాన దాగని సత్యాలు

**న్యూఢిల్లీ, జూలై 18 (సమ సమాజం):** ప్రభుత్వాలు ఉన్నదానికి అతిశయం జోడించి ఎక్కువచేసి చెప్పుకోవడం సహజం. కానీ మోడీ ప్రభుత్వం లేనిదానిని కూడా ఉన్నట్టుగా, జరగనిదానిని జరిగినట్టుగా చెప్పడమే ఆశ్చర్యం కలిగిస్తోంది. అతిశయాలకు కూడా ఓ హద్దు ఉండడం లేదు. లోపాలను అంగీకరించలేకపోవడం కనిపిస్తోంది. గతంలో భారత్ వెలిగిపోతోందన్న ప్రచారాన్ని మించి ఇప్పుడు మోడీ ప్రభుత్వ ప్రచారాలు సాగుతున్నాయి. ప్రజలు ఏమనుకుంటారో అన్న ఆలోచన ఉండడం లేదు. బహిరంగ మలవిసర్జన నుంచి గ్రామీణభారతం పూర్తిగా విముక్తి చెందిందని ప్రభుత్వం చేస్తున్న వాదనలో నిజం లేదని వాస్తవాలు చెబుతు న్నాయి. 4371 నగరాలను ఈ విధంగా ప్రకటించినట్టు, పారిశుద్ధ్యం నూరుశాతం మెరుగుపడినట్టు, 11కోట్ల ఇళ్ళలో మరుగుదొడ్లు నిర్మించినట్టు ప్రభుత్వం లెక్కలు చెప్పింది. సౌత్ ఏషియన్ లేబర్ నెట్‌వర్క్ గత ఏడాది చేసిన సర్వే ప్రకారం భారత జనాభాలో 45 శాతం ఇంకా బహిరంగ విసర్జననే పాటిస్తున్నారు. పన్నెండులక్షల మరుగుదొడ్లు ఇంకా నిర్మించాల్సి ఉంది. ఇక, బహిరంగ మలవిసర్జనకు దూరమైన నగరాలంటూ ప్రభుత్వం ప్రకటించిన వాటిలో నిజానికి 1276 నగరాల్లోనే పూర్తిగా పనిచేస్తున్న, నీటి సదుపాయం ఉన్న మరుగుదొడ్లు ఉన్నాయి. పోషకాహారలోపం నుంచి 2022 కల్లా భారతదేశానికి విముక్తి పొందినట్లుగా ప్రకటించారు. పోషకాహారాన్ని అందించడం లక్ష్యంగా మిషన్ 'పోషణ్' పనిచేస్తున్నది. పోషకాహారాన్ని సమకూర్చేందుకు ఒక లక్షా ఎనభై ఒక్కవేల కోట్లు కేటాయించారని లెక్కలు చెబుతు న్నాయి. గత ఏడాది అక్టోబర్‌లో విడుదలైన గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో మొత్తం 116 దేశాల్లో భారతదేశం 101వ స్థానంలో ఉంది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ స్కీమ్ మరో నిజం బయటపెట్టింది. 15 నుంచి 49 సంవత్సరాల మధ్య ఉన్న మహిళల్లో దాదాపు 57శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. పిల్లల్లో 11శాతం మందికి మాత్రమే సమతుల్యమైన ఆహారం లభ్యమవుతోంది. తక్కువ బరువున్నవారు 32.1 శాతం, ఎదుగు దల ఆగిపోయినవారు 35.5శాతం అంటూ ఈ నివేదిక చాలా వివరాలు తెలియచేసింది. ఇలా నిజాలను దాచి ఏం వెలగబెట్టారన్న దానికి సమాధానం రావడం లేదు. నిజంగానే అభివృద్ధి ఎజెండా ఉంటే ఇవన్నీ చేసి చూపాలి.

# శ్రీశైలం ప్రాజెక్టుకు పెరుగుతున్న వరద

(మొదటి పేజీ తరువాయి) సామర్థ్యానికి చేరువలో ఉండడం.. ఇంకా వరద వచ్చే అవకాశం ఉండడంతో వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు వదులుతున్నారు. శ్రీశైలానికి ప్రస్తుతం 3.06 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. జలాశయం పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా.. 110.34 టీఎంసీలకు చేరింది. మరో 4 రోజుల పాటు ఇదే స్థాయిలో వరద నమోదయ్యే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. నాలుగు నుంచి అయిదు రోజుల్లో జలాశయం నిండే అవకాశం ఉంది. ఇక జూరాల ప్రాజెక్టుకు 1.65 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 1.52 లక్షల క్యూసెక్కులను వదులుతున్నారు. తుంగభద్ర డ్యాంకు 1.68 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. సుంకేశుల ద్వారా 1.52 లక్షల క్యూసెక్కులను శ్రీశైలానికి విడిచిపెడుతున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల నుంచి 3.05 లక్షల క్యూసెక్కులు విడుదలవుతుండగా శ్రీశైలం డ్యాం వద్ద 3.06 లక్షల క్యూసెక్కుల ఇన్ఎ÷-లో నమోదవుతోంది. ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి కోసం 31,784 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. కాగా, శ్రీశైలం నిండిన తర్వాత నాగార్జునసాగర్‌కు నీటి విడుదలపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇక సాగర్‌కు 25,427 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. కుడి, ఎడమ, వరద కాల్వలు, ఎస్ఎల్‌బీసీ, ప్రధాన జల విద్యుత్ కేంద్రానికి నీటి విడుదల లేదు. పులిచింతలకు 4,257 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. మూసీ ప్రాజెక్టుకు ఆదివారం ఇన్‌ఫ్లో తగ్గుముఖం పట్టింది. 3, 7, 10వ నంబరు గేట్లను మూసివేశారు.

# పార్లమెంట్ భవనంలో రాష్ట్రపతి ఎన్నిక తొలుత ఓటేసిన ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి) వినియోగించుకున్నారు. 776 మంది ఎంపీలు, 4033 మంది ఎమ్మెల్యేలు ఓటు వేయనున్నారు. ఎన్నికల బరిలో ఎన్డీఏ అభ్యర్థి ద్రౌపది ముర్ము , ప్రతిపక్షాల అభ్యర్థి యశ్వంత్ సిన్హా ఉన్నారు. కాగా ఎన్డీఏ భ్యర్థి ముర్ముకే సంఖ్యాబలం అనుకూలంగా ఉంది. ముర్ముకు ఎన్డీఏ పక్షాలతో పాటు వైసీపీ, టీడీపీ, శివసేన, బీజేడీ మద్దతు ఇస్తున్నాయి. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. ఈ నెల 21న ఎన్నికల ఫలితాలు వెల్లడిస్తారు.



# పార్లమెంట్ సమావేశాలు అతి ముఖ్యమైనవి



సమావేశాల సందర్బంగా మీడియాతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 18 ( సమ సమాజం):** పార్లమెంట్ సమావేశాలు చాలా ముఖ్యమైనవన్న ప్రధాని మోడీ సభ్యులంతా చర్చల్లో పాల్గొనాలన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు అర్థవంతంగా జరుగుతాయని భావిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. నేటి నుంచి పార్లమెంట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ సమావేశాలు చాలా ముఖ్యమైనవన్న ప్రధాని.. సభ్యులంతా చర్చల్లో పాల్గొనాలన్నారు. వచ్చే 25 ఏళ్ల భవిష్యత్‌ను నిర్మించుకోవాల్సిన సమయమిదని పేర్కొన్నారు. సభ్యులందరూ ఉభయసభల్లో లోతైన చర్చలు జరపాలని ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. ఈ సమావేశా ల్లోనే కొత్త రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికవుతారని.. జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తారని చెప్పారు. సమావేశాలను దేశప్రయోజనాల కోసం ఉపయోగించుకుందామన్న మోదీ.. పార్లమెంట్‌లో చర్చలు, విమర్శలు అర్థవంతంగా జరగాలని ఆకాంక్షించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభ మయ్యాయి. అలాగే రాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంట్‌లో మీడియాతో మాట్లాడుతూ ఇది ఆజాదీకా అమృత్ మహోత్సవ్ యుగమని అన్నారు. దేశంలో కొత్తశక్తిని పెంపొందించేందుకు.. పార్లమెంటు సభ్యులు మాద్యమంగా మారాలని పిలుపిచ్చారు. ఈ సెషన్‌ను దేశ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుందామన్నారు. పార్లమెంటులో చర్చలు జరగాలని.. విషయాలను లోతుగా విశ్లేషించాలని మోదీ అన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం కావాలి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి



**మెదక్, జులై 18 ( సమ సమాజం):** రాష్ట్రవ్యాప్తంగా 12, 770 గ్రామ పంచాయతీలలో 36, 500 మంది గ్రామ పంచాయతీ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ అన్నారు. సంవత్సరాలు గడిచినప్పటికీ పంచాయతీ కార్మికులను ప్రభుత్వాలు పటించుకోకుండాఎట్టి చాకిరి చేపిస్తున్నాయని, పని భద్రత కనీస వేతనాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయక పోవడంతో పారిశుద్ధ పనులు చేస్తూ చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ అనారోగ్యాల పాలై ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్17:49 గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల వలె జీవో నెంబర్ 60 ప్రకారం వివిధ కేటగిరీల వారిగా 15, 600/లు 19500/లు 22, 750/లు, వేతనాలు పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా పనులు చేస్తున్న పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 51 సవరించాలి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అర్హత కలిగిన కారోబార్ బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక స్టేటస్ కల్పించి పదోన్నతులు కల్పించాలని, మేమో 20 26 సాకుతో పంచాయతీ సిబ్బందితో మరుగుదొడ్లు కంచే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని, అక్రమంగా పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల తొలగింపులు ఆపాలని, ప్రతినెల 5వ తేదీ లోపు కార్మికులకు జీతాలు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రకటించిన విధంగా పంచాయతీరాజ్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి గ్రామపంచాయతీ కార్మికులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే పోరాటాలలో మెదక్ జిల్లా గ్రామపంచాయతీ కార్మికులందరూ ఐక్యంగా ఆందోళన పోరాటాలలోకి రావాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నరమ్మ గారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి యూనిఫామ్, గ్లాజులు, సబ్బులు నూనెలను విధిగా అందించాలని జిల్లావ్యాప్తంగా కార్మికుల ఇన్సూరెన్స్ స్కీమును పకడ్బందీగా అమలు చేయాలని, అనారోగ్యం పాలై మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు.17:49 విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి యూనిఫామ్, గ్లాజులు, సబ్బులు నూనెలను విధిగా అందించాలని జిల్లావ్యాప్తంగా కార్మికుల ఇన్సూరెన్స్ స్కీమును పకడ్బందీగా అమలు చేయాలని, అనారోగ్యం పాలై మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. గ్రామపంచాయతీ మెదక్ జిల్లా కార్యదర్శి ఆసిఫ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని, స్థానిక సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం వీడనాడాలని డిమాండ్ చేశారు. జిల్లా గ్రామపంచాయతీ అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికులందరూ ఐక్యం కావాలని, ప్రభుత్వాల నిరంకుషానికి, మోసానికి వ్యతిరేకంగా ఆందోళన పోరాటాలు చేయాలని అన్నారు. మహాసభల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పోడు సాగుదారుల పోరాటానికి సంఘీభావంగా రాష్ట్ర కేంద్రానికి 1410 రూపాయల విరాళాని అందించడం జరిగింది. ఈ మహాసభలకు జిల్లావ్యాప్తంగా 21 మండలాల నుంచి గ్రామపంచాయతీ నాయకులు కార్మికులు హాజరు కావడం జరిగింది.

## టేక్మాల్ లో ఆరోగ్య క్యాంపు ను ప్రారంభించిన సర్పంచ్ సుప్రజ భాస్కర్



**టేక్మాల్, జులై 18 ( సమ సమాజం):** మెదక జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో సోమవారం నాడు టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టేక్మాల్ గ్రామ పంచాయతీ వద్ద గాంధీ భవనంలో ఏర్పాటు చేసినటువంటి వైద్య ఆరోగ్య క్యాంపును టేక్మాల్ గ్రామ సర్పంచ్ నాయికోటి సుప్రజ భాస్కర్. ఎంపీటీసీ నిమ్మ వాణి వైద్య సిబ్బంది తోకలిసి కంప్యు ను ప్రారంభించారు.డాక్టర్ లు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందచేయడం జరిగింది. ప్రస్తుతం వాతావరణ మార్పుతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్ని ఏదైనా సీజరన్ వ్యాధులు దగ్గు, జ్వరం, జలుబు, తదిదర వ్యాధులు ఉంటే ముందుగానే హాస్పిటల్ కు వచ్చి పరీక్షలు చేసుకొని డాక్టర్ చెప్పిన సలహాలు పాటించాలని కోరారు. ఈ క్యాంపు లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది.శమల,వసంత.సుగునకర్.భూదేవి. పంచాయతీ కార్యదర్శి రాకేష్ కుమార్. విరమని. మోహిజ్. విజయ.యాదమ్మ తదితరులు పాల్గొన్నారు..

## రంగారెడ్డిలో ఆశావర్కర్ల ధర్నా



**రంగారెడ్డి, జులై 18 ( సమ సమాజం):** ప్రతినెలా కనీస వేతనం చెల్లింపుతో పాటు మరో 13 డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, ఆశా వర్కర్లు రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. తమ డిమాండ్ లను పరిష్కరించాలని డ ఆఓఊక్ష స్వరాజ్యలక్ష్మికి ఇవాళ వినతి పత్రం సమర్పించారు. 'చెట్టు మీద కొంగ కేసీఆర్ దొంగ, వద్దురా వద్దురా కేసీఆర్ పాలన, ప్రభుత్వ వైఖరి నశించాలి' అంటూ నినాదాలు చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని ఆశా వర్కర్లు హెచ్చరించారు. ఈ ధర్నాలో వీరికి సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు.

# మంచ్యాతండాలో దారుణం

### ఆస్తి తగాదాల్లో తమ్ముడి ఆత్మహత్య

**మహబూబాబాద్,జులై 18 ( సమ సమాజం):** మంచ్యాతండాలో దారుణం జరిగింది. ఆస్తి పంపకాల్లో అన్నాదమ్ముల మధ్య ఘర్షణ తమ్ముడి ఆత్మహత్యకు దదారితీసింది. తమ్ముడిపై అన్న, అతని కుమారులు దాడి చేశారు. అవమానభారం భరించలేక తమ్ముడు వెంకన్న ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే కుటుంబసభ్యులు అతనిని ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వెంకన్న మృతి చెందాడు. ఈ ఘటనతో తండాలో కలకలం రేగింది. వెంకన్న సోదరుడు బాలు ఇంటిపై దాడి జరిగే అవకాశం ఉండడంతో తండాలో ఉద్రిక్తత నెలకొంది. భూ వివాదమే అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. వెంకన్న మృతికి కారణమైన బాలు కుటుంబాన్ని శిక్షించాలని వారు కోరారు. సమాచారం అందుకున్న పోలీసులు మంచ్యాతండాకు చేరుకుని విచారణ జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో తండాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పోడు రైతులపై దాడులు ఆపాలి

### మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ లేఖ

**హైదరాబాద్, జులై 18 ( సమ సమాజం):** పోడు రైతులపై ఫారెస్ట్, పోలీసు అధికారుల దాడులు నిలిపివేయాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేసింది. దీనిపై మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ విడుదలైంది. రైతులపై పెట్టిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు ఎత్తివేయాలని లేఖలో మావోయిస్టులు పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులపై పాశవిక దాడులు చేయిస్తోందని ఆరోపించారు. హరితనిధి పేరుతో చేసే వసూళ్లను వెంటనే నిలిపివేయాలన్నారు. అడవితో పెనవేసుకుని ఉన్న ఆదివాసుల జీవితాలను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసిందని ఆరోపించారు. ఇప్పటికే ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ జోన్ పేరుతో ఆదివాసీల గూడాలను ఖాళీ చేయిస్తూ వారి జీవితాలను చిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. వరంగల్, ములుగు, అదిలాబాద్, వనపర్తి, మహబూబ్ నగర్ వంటి ఏజెన్సీ జిల్లాలో ఎక్కడో ఓచోట ఫారెస్ట్ జులుం, దౌర్జన్యాలు, దాడులు కొనసాగుతూనే ఉన్నాయని..దీంతో రాష్ట్రంలో ఆదివాసులకు రక్షణ కరువైందని అన్నారు. ఆదివాసి చట్టాలను అమలుచేయకుండా వాటిని కాలరాసి అమాయక ఆదివాసీలను అడవి నుంచి వెళ్లగొట్టే పథకాలు రచిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అరాచకాలపై ఆదివాసీలు తమ పోరాటాన్ని ఉధృతం చేయాలని మావోయిస్టులు పిలుపునిచ్చారు.


చురుకుగా వరంగల్ ఆస్పత్రి నిర్మాణం పనులు

# మంత్రులతో కలిసి పనులు పరిశీలించిన మంత్రి హరీష్ రావు

**వరంగల్, జులై 18 ( సమ సమాజం)::** వరంగల్‌లో మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్ పర్యటించారు. సెంట్రల్ జైలు స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న మల్టీసూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను, నిర్మాణ నమూనాను మంత్రులు పరిశీలించారు. వరంగల్‌లో నిర్మిస్తున్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను వేగవంతం చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. వరంగల్ పర్యటనలో ఉన్న ఆయన సహచర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్‌తో కలిసి ఆస్పత్రి పనులతోపాటు, నిర్మాణ నమూనా పరిశీలించారు. ప్రస్తుతం 700 మంది కార్మికులు పనిచేస్తున్నారని దసరా తర్వాత 2,500 కార్మికులతో నిర్మాణ పనులు చేయిస్తామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఆస్పత్రి నిర్మాణం కోసం 700 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఆస్పత్రి నిర్మాణం మరింత వేగంగా జరిగేందుకు చర్యలు. వర్షాలు తగ్గాకా 2,500 మంది కార్మికులతో నిర్మాణ పనులు. 24 అంతస్థుల భవనానికి అన్ని అనుమతులు తీసుకున్నాం. భవనంలో 16 అంతస్థులు ఆస్పత్రి నిర్మాణం. మిగిలిన 8 అంతస్థుల్లో వైద్యులకు వసతి, సెమినార్ హాళ్ల నిర్మాణం జరుగుతుందని హరీశ్?రావు, తెలిపారు. ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షిస్తున్నట్లు హరీశ్ వివరించారు. మొత్తం 24 అంతస్తుల ఆసుపత్రి నిర్మాణం చేపట్టగా.. అందులో 16 అంతస్తులు రోగుల కోసం మిగిలిన 8 అంతస్తులు వైద్యులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు కేటాయించినట్లు హరీశ్‌రావు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే నరేందర్, వరంగల్ మేయర్ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.




# ఆర్‌సి 15 కోసం రామ్‌చరణ్ కసరత్తులు



మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్ ఫిట్‌నెస్ ఫ్రీక్ అని అందరికీ తెలిసిందే. కఠినతరమైన కసరత్తులతో తన శరీరాన్ని ఎప్పుడూ ఫిట్‌గా ఉంచుకోవడం అతడికి నిత్యకృత్యంగా మారింది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో అతడు నటించిన 'వినయవిధేయ రామ' చిత్రం కోసం సిక్స్ ప్యాక్ బాడీని బిల్డ్ చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత నుంచి అతడు అదే బాడీని మెయిన్ చేస్తూ వచ్చాడు. ప్రస్తుతం చెర్రీ.. శంకర్ దర్శకత్వంలో ఓ యాక్షన్ మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో కూడా రామ్‌చరణ్ తన సూపర్ ఫిజిక్ తో అభిమానుల్ని అలరించబోతున్నాడు. దీని కోసం కిల్లర్ వర్కవుట్ చేస్తున్నట్టు ఒక వీడియో ద్వారా చెప్పాడు. ఫిట్ నెస్ ట్రైనర్ రాకేశ్ ఉడియార్ పర్యవేక్షణలో చెర్రీ జిమ్ లో కసరత్తులు చేస్తున్నాడు. 'సన్ డే మార్నింగ్ కిల్లర్ వర్కవుట్ విత్ రాకేశ్ ఉడియార్' అనే కేప్షన్ ఇస్తూ అతడు వదిలిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సినిమాలో చేయబోయే పాత్రతో పాటు అపీరెన్స్ కూడా చాలా ముఖ్యమని నమ్మే రామ్ చరణ్.. అభిమానుల కోసం తన బాడీని ఎప్పుడూ ఫిట్ గా ఉంచుకోవడం హాబీగా మార్చుకున్నాడు. ఆర్‌సి 15 చిత్రంలో ఐఏయస్ ఆఫీసర్ గా నటిస్తుండడంతో.. దానికి తగ్గట్టుగా మేకోవర్ అవుతున్నాడు. అందులో భాగంగానే జిమ్ లో కఠినతరమైన కసరత్తులు చేస్తున్నాడని తెలుస్తోంది. ఆసక్తికరమైన కథాకథనాలతో తెరకెక్కుతోన్న ఆర్‌సి 15 చిత్రాన్ని దిల్ రాజు నిర్మిస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. శ్రీకాంత్, జయరామ్, సునీల్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ కోలీవుడ్ నట దర్శకుడు యస్.జే సూర్య విలన్‌గా నటిస్తున్నట్టు ఇదివరకే వార్తలొచ్చాయి. శంకర్ గతంలో చేసిన 'ఒకేఒక్కడు' చిత్రానికిది 2.0 వెర్షన్ అంటున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేస్తున్నట్టు సమాచారం.

# అతితక్కువ రన్‌టైమ్‌తో విడుదలకు సిద్ధంగా థ్యాంక్యూ




అక్కినేని నాగచైతన్య తాజా చిత్రం 'థ్యాంక్యూ' విడుదలకు సిద్ధమైంది. నిజానికి ఈ సినిమా జూలై 8న థియేటర్స్‌లోకి రావాలి. కానీ కొన్ని కారణాల వల్ల ఈ నెల 22కు విడుదల తేదీ మార్చారు. అక్కినేని ఫ్యామిలీకి 'మనం'చిత్రంతో మెమరబుల్ హిట్ ఇచ్చిన విక్రమ్ కె కుమార్ ఈ సినిమాకి దర్శకుడు అవడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇంతకు ముందు విడుదలైన 'థ్యాంక్యూ' చిత్రం టీజర్, ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే.. ఈ సినిమాలోని సింగిల్స్‌కు కూడా మంచి అప్లాజ్ వచ్చింది. ఇదిలా ఉంటే.. ఈ సినిమాకు చాలా తక్కువ రన్‌టైమ్‌ను ఫిక్స్ చేయడం గమనార్హం. సాధారణంగా పెద్ద హీరోల సినిమాలకు ఈ మధ్యకాలంలో రెండున్నర గంటలకు కాస్త ఎక్కువగానే రన్ టైమ్‌ను సెట్ చేస్తున్నారు. అయితే 'థ్యాంక్యూ' చిత్రానికి మాత్రం కేవలం 2గంటల 9 నిమిషాలు మాత్రమే ప్రదర్శనా సమయాన్ని నిర్ణయించడం ఆశ్చర్యం అనిపిస్తోంది. ఇందులో నాగచైతన్య జీవితం 'ప్రేమమ్' తరహాలో.. మూడు దశల్లో కనిపిస్తుందని చెబుతున్నారు. రాశీఖన్నా , అవికాగోర్ ,మాళవికా నాయర్ లతో చైతూ ప్రేమ సన్నివేశాలు అందరినీ ఎమోషనల్‌గా ఆకట్టుకుంటాయని దర్శకుడు చెబుతున్నాడు. ఇక చైతూ మహేశ్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ కు ప్రెసిడెంట్ గా నటిస్తున్నట్టు సమాచారం. దానికి సంబంధించిన సన్నివేశాలు మహేశ్ అభిమానుల్ని కూడా మెప్పిస్తాయని టాక్. సాయి సుశాంత్ రెడ్డి, ప్రకాశ్‌రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకి తమన్ సంగీతం అందిస్తున్నారు. పిసీ శ్రీరామ్ సినిమాటోగ్రఫీ చిత్రానికే హైలైట్ కానుంది. దిల్‌రాజు ప్రొడక్షన్స్ లో నిర్మాణం జరుపుకున్న ఈ సినిమా ప్రమోషన్స్ ను వేగవంతం చేశారు. అందులో భాగంగా.. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ ఇటీవలే జరిగింది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in